దివ్యాంగుల సాధికారత పురస్కారం ప్రదానం



పురస్కారాన్ని అందుకుంటున్న పడమటి సురేఖారెడ్డి

మల్లాపూర్: నాచారం సాధన మానసిక దివ్యాంగుల పాఠశాల వ్యవస్థాపక డైరెక్టర్ పడమటి సురేఖారెడ్డికి ప్రతిష్టాత్మకమైన మహిళా, వికలాంగుల సాధికారత–2025 పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఆదివారం మాదాపూర్‌లో దక్షిణ భారత సీఎస్‌ఆర్ సమ్మిట్‌లో విశ్రాంత ఐఏఎస్ తేజోవత్ రామచంద్రు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. గత 30 ఏళ్లుగా దివ్యాంగులకు విద్య, వారి సంరక్షణ చేస్తున్న అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు.

పేదలకు మెరుగైన సేవలు అందించాలి

మల్కాజిగిరి: పేదలకు మెరుగైన సేవలందించి గుర్తింపు తెచ్చుకోవాలని ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆదివారం బీజేఆర్‌నగర్‌లో ఇ – ఉమర్ దయాగ్నస్టిక్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆధునిక జీవన విధానంలో జీవన శైలితో పాటు ఆహారపు అలవాట్లు మారిపోయాయన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే తరచూ కనీస వైద్యపరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సత్యమూర్తి,బాబు, మసీదు కమిటీ సభ్యులు వాజిద్ అలీ, షాజిద్‌ఉస్సేన్, మహ్మద్ రఫీ, అస్లాం, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు





మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ అనంతసరస్వతీనగర్‌లోని జ్ఞాన సరస్వతీ అమ్మవారి దేవాలయం 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరిరోజు అమ్మవారికి శత ఘటాభిషేకం, లక్షపుష్పార్చన, అలంకరణ, పూర్ణాహుతి, అమ్మవారి ఊరేగింపు ఘనంగా జరిగింది. అర్చకులు రాజశేఖరశర్మ, సాయి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, ఆలయ చైర్మన్ హరీష్, ఈవో రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు మంగమ్మ, రాఘవేంద్రచారి, గోపీనాథ్, బాలస్వామి, శ్రీకాంత్, బుచ్చిబాబు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: కమల హాస్పిటల్, గాయత్రీనగర్ ఫేస్– 1 సంయుక్తాధ్వర్యంలో ఆదివారం లక్ష్మీనగర్ హుడాపార్కు వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ ప్రారంభించారు. 250 మందికి వైద్య పరీక్షలకు హాజరు కాగా.. వారికి జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, పల్మనాలజీ, ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. నాయకులు హరినాథ్‌రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ నవీన్‌కుమార్, కాలనీ అధ్యక్షుడు లింగరాజు, ప్రధాన కార్యదర్శి మధుయాదవ్, వైద్యులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



కార్పొరేటర్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

ఎల్‌బీనగర్: కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని శ్రీపురం ఫేజ్–1 కాలనీవాసులు ఆదివారం కాలనీ సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతి ఇచ్చిన వారిలో పద్మారెడ్డి, నారాయణరెడ్డి, రాంరెడ్డి, దామోదర్‌రావు, పాండురంగం, అరవింద్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, సూర్యవర్ధన్‌రెడ్డి, బాలకృష్ణ ఉన్నారు.

ఆహ్లాదం.. ఆనందం

అన్ని సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులో లక్ష్మీనగర్ పార్కు

ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేయిమంది రాక

నిత్యం పర్యవేక్షణలో మున్సిపల్ అధికారులు



బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని లక్ష్మీనగర్(హుడా) పార్కు ప్రజలకు ఆహ్లాదం, ఆనందాన్ని పంచుతుంది. హుడా నిధులు, గ్రీన్ బడ్జెట్ కింద పార్కును అన్ని రకాల మొక్కలతో సుందరంగా అభివృద్ధి చేశారు.



అందమైన పూల మొక్కలతో..

పచ్చని చెట్లు, అందమైన పూల మొక్కలు, పిల్లల ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో వేయిమందికి పైగా పార్కులో సేద తీరుతున్నారు. వాకర్లు, యోగాసనాలు అభ్యసించేవారు, ఆటలు ఆడేవారు, కిడ్స్ జోన్‌లో పిల్లలను ఆడించే వారు ఈ పార్కుకు వస్తున్నారు. వారంతా ఉదయం, సాయంత్రం వేళల్లో ఆహ్లాదం పంచుకుంటూ ఆనందాన్ని నింపుకుంటున్నారు. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు.

హుడానిధులు రూ. 40 లక్షల వ్యయంతో..

లక్ష్మీనగర్ (హుడా) పార్కు మూడెకరాల స్థలంలో విస్తరించి ఉంది. హెచ్‌ఎండీఏ నిధులు రూ.40లక్షల వ్యయంతో ముందుగా అభివృద్ధి చేశారు. అందులో భాగంగా వివిధ రకాల మొక్కలతో పాటు ఔషధ మొక్కలు, పూల మొక్కలను నాటారు. అంతేకాకుండా సెల్ఫీ పాయింట్ వ్యూ లాగా మొక్కలను పెంచారు. వాకింగ్ ట్రాక్‌ను పునర్నిర్మాణం చేసి చుట్టూ పూల మొక్కలను ఏర్పాటు చేశారు.

గ్రీన్ బడ్జెట్ కింద రూ.కోటి నిధులతో..

లక్ష్మీనగర్ పార్కును గ్రీన్ బడ్జెట్ కింద అభివృద్ధి చేసేందుకు రూ.35 లక్షలు కేటాయించారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.70 లక్షలతో ఆటవస్తువులు, షటిల్ కోర్టు నిర్మాణం, పార్కు ప్రహరీ, పెయింటింగ్, ముఖద్వారం ఆర్చీ నిర్మాణ పనులను చేపట్టారు. గతంలో ప్రజలు సేద తీరేందుకు మూడు షెడ్‌లు నిర్మించారు. వాటిలో సేద తీరడంతో పాటు యోగాసనాలు నేర్పిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది.

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేశాం..



బోడుప్పల్ నగర ప్రజలు సేద తీరే విధంగా పార్కును అభివృద్ధి చేశాం. అన్ని రకాల చెట్లు, పూల మొక్కలు, చిన్న పిల్లలకు కిడ్జ్‌జోన్ ఏర్పాటు చేశాం. ప్రజలు పార్కును పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలి. ఇష్టానుసారంగా వ్యర్థాలు పారవేయకుండా డస్ట్‌బిన్స్‌ను వినియోగించుకోవాలి.

– శైలజ, కమిషనర్ బోడుప్పల్

అభివృద్ధికి చొరవ చూపేలా ఉండాలి



లక్ష్మీనగర్‌లో షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: కాలనీ సంక్షేమ సంఘాల పనితీరు కాలనీ అభివృద్ధికి చొరవచూపేలా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, లక్ష్మీనగర్ కాలనీలో సంక్షేమసంఘం షెడ్డును ఆదివారం కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం అంశాలపై కాలనీ సంక్షేమసంఘాలు దృష్టి సారించి సాధించుకోవాలన్నారు. అందుకు కావాల్సిన సంపూర్ణ సహకారం అందజేస్తానన్నారు. అభివృద్ధి అంశమే కాకుండా ఏ ఇతర అవసరాలున్నా తనవంతు తోడ్పాటును అందిస్తానన్నారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు గుమ్మడి జంపాల్‌రెడ్డి, దూసరి నవీన్‌గౌడ్, రమేష్, నరేందర్, నిస్సార్ అహ్మద్‌గోరీ, సంక్షేమసంఘం ప్రతినిధులు రాంమ్మోహన్‌రావు, కృష్ణమోహన్, కోటిరెడ్డి, రాంరెడ్డి, మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, యాదవరెడ్డి, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రాజిరెడ్డి

బోడుప్పల్: ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీజీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. చెంగిచర్ల ఆర్టీసీ డిపోలో ఆదివారం జరిగిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఏర్పడటంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర కీలకమైందని, మేనిఫెస్టోలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్నా కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశాన్ని ఇప్పటి వరకు అమలు చేయకపోవడాన్ని కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. కార్మిక సంఘాలను పునరుద్ధరించాలని, విలీన ప్రక్రియను పూర్తి చేయాలని, వేతన సవరణ జాప్యం అవుతున్నందున ఐఆర్ ప్రకటించాలన్నారు. ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్ నియామకాలను రద్దు చేసి రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రీజనల్ నాయకులు లక్ష్మయ్య, డిపో కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు వెంకటేష్, కోశాధికారి ఎండీ సుల్తాన్‌పాషా, శ్రీనివాస్, యాదయ్య, వెంకటేష్, కుమార్, ఆర్‌ఎస్‌రెడ్డి, కేవీ రెడ్డి, మోహన్, చంద్రకళ పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి సహకరించండి



ఎంపీ ఈటలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ శ్రవణ్ ఎంపీ ఈటల రాజేందర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎంపీని కలిసిన అనంతరం మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో ఉంచుకుని డివిజన్ పరిధిలో పవర్‌బోర్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. రాజీవ్‌నగర్ కాలనీవాసులు రైల్వే విభాగంతో భూవివాదం ఉందని, సమస్య పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. కాలనీలో పర్యటించిన అనంతరం సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారన్నారు. కాలనీవాసులు యాకుబ్‌రెడ్డి, ప్రదీప్, మహేందర్, మౌనిష్, అశోక్, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలీల అభివృద్ధికి కృషి



కాశీనాథ్, చెన్నప్పను సత్కరిస్తున్న దృశ్యం

బోడుప్పల్: పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేద్దామని ఆలిండియా పద్మశాలీ సత్రాల చైర్మన్ సిలివేరు కాశీనాథ్, మాజీ ప్రొఫెసర్ చెన్నప్ప అన్నారు. బోడుప్పల్‌లో ఆదివారం నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పద్మశాలీలు ఐక్యంగా ఉండి ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేద్దామన్నారు. పద్మశాలీలు ఆర్థికంగా వెనకబడిన వారికి తమవంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. బోడుప్పల్ పద్మశాలీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాయిని అమృతం, అధ్యక్షుడు వెంకటేశం, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, శ్రీనివాస్, కార్యదర్శి మధుమోహన్, ప్రతినిధులు విజయ్‌కుమార్, నర్సింగ్‌రావు, సమ్మయ్య, ఉపేందర్, డాక్టర్ లక్ష్మీ వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటుతో సమస్యల పరిష్కారం

కుషాయిగూడ: చర్లపల్లి డివిజన్, నాగర్జుననగర్ కాలనీ సంక్షేమసంఘం అధ్యక్షుడిగా యావపురం రవి నియామితులయ్యారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయనను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అందరి సహకారంతో కాలనీ అభివృద్ధి, సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు. తనపై విశ్వాసంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్‌రెడ్డి, కోశాధికారిగా బొల్లంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సయ్యద్ సాదిక్, బైరంకొండ గోపాల్‌యాదవ్, మచ్చ మహేందర్‌గౌడ్‌తో పాటుగా సాయివివేక్, శ్రీశైలం, వెంకటేష్‌గౌడ్, నాగరాజు, మహ్మద్ జహంగీర్ పాషా, కొండల్‌రెడ్డికి కమిటీలో ఉన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం..

ఉప్పల్: ఉప్పల్ భగాయత్‌లోని ఆత్మగౌరవ భవన్‌లో సోమవంశ సహస్రార్జున క్షత్రియ ప్రాంతీయ సమాజ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఆదివారం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోగా.. కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్టీసీ ముఖ్య కార్యనిర్వహణాధికారి డా.విశ్వనాథ్ , రవీందర్, ఉపాధ్యక్షులు నాగురావు నామాజీ, శ్రీనివాసరావు నియమితులయ్యారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

పోచారం: తాళం వేసిన ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోచారం ఇన్‌స్పెక్టర్ రాజు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మక్తలోని చంద్రారెడ్డి ఎన్‌క్లేవ్‌లో ధారావత్ మౌనిక తన భర్త ముగ్గురు పిల్లలతో కలిసి నివాసం ఉంటోంది. ఆమె భర్త శనివారం పనికి వెళ్లగా, పెద్ద కొడుకుకు ఆరోగ్యం బాగోలేకపోవడంతో మౌనిక ఇంటికి తాళం వేసి హాస్పిటల్‌కు తీసుకెళ్లింది. తిరిగి వచ్చే లోగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి నగలు, నగదు దోచుకెళ్లారు. సుమారు రూ. 75 వేల సొత్తు చోరీకి గురైనట్లు బాధితురాలు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అల్వాల్: రోడ్డు ప్రమాదంలో పాల వ్యాపారి మృతి చెందిన ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై అంబికాగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్ మాధవీనగర్‌లో నివసించే ఆంథోనిదాస్ (55) పాలు సరఫరా చేస్తుంటాడు. కాగా రోజు మాదిరిగా ఆదివారం ద్విచక్ర వాహనంపై పాలు సరఫరా చేసి తిరిగి వస్తుండగా అల్వాల్ లయోలా కళాశాల వద్ద రోడ్డు మలుపు తిరుగుతుండగా సుచిత్ర నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం కొంపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి కుమారుడు సందీప్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

నాగోలు: అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. సత్యనగర్ జనప్రియా, మానస ఎంక్లేవ్, మోహన్ నగర్ జనప్రియ, స్నేహపురి కాలనీల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాలనీ, అపార్ట్‌మెంట్ వాసులు ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ పార్క్, ప్రజనివాస్ ఫేస్–1 లోనూ నూతన ఓపెన్ జిమ్‌లకు ప్రతిపాదనలు పెట్టామని త్వరలోనే అక్కడ కూడా ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిషోర్, శ్రీనివాస్, భానుప్రసాద్, రామోహన్ రెడ్డి, పృథ్వీ, రాజేష్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

వనస్థలిపురం: జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో కాలనీల్లో ఏర్పాటు చేసే ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రశాంత్‌నగర్ కాలనీలోని పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలాజీనాథ్, కరుణాకర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, పద్మారెడ్డి, చంద్రశేఖర్, రత్నాకర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేపై ఫిర్యాదు



అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

అల్వాల్: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరామన్నారు. కాంగ్రెస్ నేతలు నిమ్మ అశోక్‌రెడ్డి, సీఎల్.యాదగిరి, సురేందర్‌రెడ్డి, కృష్ణగౌడ్, బలవంత్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, వీనస్‌మేరీ, పద్మ, నిర్మల, జ్యోతి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు వినతి

లింగోజిగూడ: మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీకృష్ణనగర్‌లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం నాయకులు కార్పొరేటర్ నర్సింహారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. రెండ్రోజుల్లో కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

జనావాసాల్లో వ్యర్థాల డంపింగ్ !

- ఆందోళన చేపట్టిన కాలనీవాసులు
- మద్దతు తెలిపిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు



డంపింగ్‌యార్డు

అల్వాల్: జనావాసాల మధ్య చెత్త డంపింగ్ చేయొద్దంటూ కాలనీవాసులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వీరికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు మద్దతుగా నిలిచారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారంలో గత కొంత కాలంగా శ్మశానవాటిక పక్కన చెత్త తరలింపు కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల నుంచి ఆటో రిక్షాల ద్వారా ఇంటింటి నుంచి సేకరించిన వ్యర్థాలను ఇక్కడ పారవేయడం, అనంతరం లారీల ద్వారా తరలిస్తారు. మొదట్లో ఇక్కడ నివాసాల సంఖ్య తక్కువగా ఉండటంతో స్థానికులు పట్టించుకోలేదు. క్రమేణా చెత్త డంపింగ్ పెరగడంతో దుర్వాసన అధికమైంది. దీంతో పాటు డంపింగ్ వ్యర్థాలను వేరుచేయడానికి ఓ షెడ్డును సైతం నిర్మించారు. అధికారులు చెత్త డంపింగ్ తాత్కాలికమని చెప్పి శాశ్వత నిర్మాణాలు చేపడుతుండటంతో కాలనీవాసులు గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్నారు. సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోవడంతో కాలనీ సంఘాలు జేఏసీగా ఏర్పడ్డాయి. డంపింగ్ యార్డు తరలించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరిస్తున్నారు. ఈ ఆందోళనలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై మద్దతు తెలిపారు.



నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కాలనీవాసులు

కాంగ్రెస్ శ్రేణుల నిరసన



నాచారం చౌరస్తాలో ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్: స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా నాచారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో నాచారంలో నిరసన చేపట్టారు. నాచారం చౌరస్తాలో ఆదివారం జగదీష్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ నేతలు కృష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, హెచ్‌ఆర్.మోహన్, వెంకటేష్, రాంరెడ్డి, మహేష్‌యాదవ్, నరేష్, బండారి రఘు, తదితరులున్నారు.

ఎలిఫెంట్ చౌరస్తాలో..

మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కప్పర సాయిగౌడ్ ఆధ్వర్యంలో జగదీష్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆధ్వర్యంలో..

మల్కాజిగిరి: స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి , కేటీఆర్‌ల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి మాట్లాడుతూ.. అప్పటి ప్రభుత్వ హయాంలో యధేచ్ఛగా సభా ఉల్లంఘనలు జరిగాయన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలచే ఎన్నుకున్న కేసీఆర్‌కు ప్రజలతో పాటు సభ కూడా గుర్తుకురావడం లేదన్నారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, నాయకులు గుండా నిరంజన్, జీవన్‌రెడ్డి, బీకే. శ్రీనివాస్, పిట్ల శ్రీనివాస్, సంతోష్, సత్యనారాయణ, బాబు, సంపత్, ఉమేష్‌సింగ్, నాగరాజు, ప్రవీణ్, విజయలక్ష్మి తదితరులున్నారు.

రామంతాపూర్: డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రధాన రహదారి వద్ద ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శాసనసభను సమర్థవంతంగా నిర్వహిస్తున్న స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఏఐసీసీ ప్రతినిధి మహ్మద్ తోఫిక్, కాంగ్రెస్ నేతలు మురళీగౌడ్, శ్రీకాంత్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి, భాస్కర్, సురేష్, సందీప్, గాయత్రి, మంగ, శోభ, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ: చర్లపల్లి, ఏఎస్‌రావునగర్, కాప్రా డివిజన్‌లకు చెందిన కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున నిరసన చేపట్టి మాజీమంత్రి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ.. స్పీకర్ గడ్డం ప్రసాదరావుపై వ్యక్తిగత దూషణలకు దిగిన జగదీష్‌రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేయడం సమంజసమేనన్నారు. ఏకవచనంతో సంబోధించి స్పీకర్ స్థానాన్ని అగౌరవపరిచిన వారే ప్రజల్లోకి వెళ్లి ఆందోళనలు చేయడం విడ్డూరంగా ఉందని, ఇది సరికాదన్నారు. మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొజ్జ రాఘవరెడ్డి, కొత్త అంజిరెడ్డి, పత్తికుమార్, సీతారాంరెడ్డి, సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, అల్లూరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాప్రా: గాంధీనగర్ నుంచి బస్టాండ్ వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ చేపట్టి మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ నేతలు నాగేశు, విఠల్‌నాయక్, సత్యనారాయణ, మల్లారెడ్డి, నాగరాజు, శ్రీహరి, షాబుద్దీన్, ప్రభాకర్, ఏసుబాబు, లాజర్, రాజు, ప్రశాంత్‌గౌడ్, అరుణ్, కిరణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి చౌరస్తాలో నిరసన తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



కాంగ్రెస్ నాయకులతో కలిసి నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి